# వేదాలను పరిరక్షించుకోవాలి.. శంకర విజయేంద్ర సరస్వతి..



అంబాజీపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త : సంస్కృతి, సాంప్రదాయలకు నిలయమైన భారత దేశంలో వేదాలను సమాజ హితం కోసం ప్రస్తుత పరిస్థితుల్లో తప్పని సరిగా పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కంచి కామకోటి 70వ పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. మండలంలోని గంగలకుర్రులో జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం స్వగృహంలో వేంచేసిన స్వామీజీ బుధవారం రాత్రి ఉమ్మడి తూర్పు గోదావరిలకు చెందిన సుమారు 200 మంది వేద పండితులు నిర్వహించిన వేద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక వసతులను శాశ్వతంగా సిమెంట్ రహదారులు, దేవాలయాలు ఇతర కట్టాడాలు నిర్మిస్తున్న మాదిరిగానే సమాజాన్ని వేదంతో పరిరక్షిస్తూ నూతన హంగులతో నిర్మించాలన్నారు. గ్రామం, ప్రాంతీయాభివృద్ధి ధ్యేయంగా సత్కార్యాలు చేస్తున్న వ్యక్తులకు ప్రతీ ఒక్కరూ సాయ పడాలన్నారు. ప్రజల ఆకాంక్షల ప్రకారం జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం రహదారులను, నూతన దేవాలయాలను, దేవాలయాల ప్రాకారాలను అభివృద్ధి చేయడం ఎంతైనా ముదాహం అన్నారు. ఇందుకు ధర్మకర్తలు, అధికారులు కూడా భాగస్వాములు కావాలన్నారు. దేవాలయాల అభివృద్ధి జరగాలని, వేదపండితులను పోషించుకోవల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా నిర్మించే వేద పాఠశాలల్లో ఆనుష్ఠానం, ఆధ్యాయనం, ఆర్థజ్ఞానం. ఆత్మ గుణాలు పెంపొందించేలా నిర్మాణాలు చేయాలన్నారు. సమాజానికి ధార్మిక పర్యావరణం ఎంతో ఆవరసరమని, దీని వల్ల విబిన్న సంస్కృతుల మధ్య సమన్వయం కలిగి సమాజా వికాసం కలుగుతుందన్నారు. గ్రామాల్లోని అన్ని దేవాలయాల్లో నిత్యం వేద పారాయణం నిర్వహించాలని తద్వారా గ్రామాలు, సమాజం దివ్య సభల్లా వెలుగొందుతూ గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం ముక్కామల గ్రామానికి చెందిన ఆకెళ్ల రాజబాబు, ధరిత్రి దంపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామికి రజత కిరీటాన్ని బహుకరించారు. అనంతరం ఏకాదశి రుద్రులు, జగ్గన్న తోట ప్రభల తీర్థ విశిష్టతను తెలిపే పుస్తకాలను స్వామివారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. స్వామివారిని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అలాగే కోనసీమలోని పలు ప్రాంతాల నుండి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.




# ఒడలరేవు తీరంలో భారీ డాల్ఫిన్ కళేబరం

అల్లవరం, డిసెంబర్ 14 (ప్రభాత వార్త): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఒడలరేవు సముద్రతీరానికి భారీ మృత డాల్ఫిన్ ఒకటి కొట్టుకొచ్చింది.. స్థానికులు దీనికి గమనించి పోలీసులకు, మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. తీరానికి కొట్టుకొచ్చినభారీ మృత కళేబరాన్ని చూసేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు. దీని బరువు సుమారు 200 కిలోలు పైబడి ఉంటుందని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. సముద్ర కెరటాలకు మృత డాల్ఫిన్ తీరంకు కొట్టుకురాగా మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు పరిశీలించారు. సముద్రంలో చమురు సహజవాయు నిక్షేపాలకోసం అన్వేషణ జరుగుతోండగా ఈ చర్యల వల్ల మత్స్యసంపద మృత్యువాతపడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఒడలరేవు మెరైన్ పోలీసులు మృత డాల్ఫిన్ కళేబరాన్ని అటవీశాఖ ద్వారా పోస్ట్‌మార్టం నిర్వహిస్తామని తెలిపారు.



# ప్రజలలో ఉత్సాహం కార్యకర్తలలో నైరాశ్యం

బిక్కవోలు ప్రభాత వార్త డిసెంబర్14: వైస్సార్సీపీ సచివాలయ ఇంచార్జ్ లను నియమించి పార్టీ స్థితిగతులను పరిశీలించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని నాయకులు అంటున్నారు. పంచాయితీలు,ఎంపీటీసీలు, అన్ని వైస్సార్సీపీ పక్షాన వున్నా పార్టీ అధినేత సచివాలయం ఇంచార్జ్ లను నియమిస్తున్నారు అంటే వచ్చే ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు అని అర్థం అవుతుంది. మండల స్థాయి లో కార్యకర్తలు ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేశారు.అధికారంలోకి వచ్చాక పార్టీకి కార్యకర్తల పని లేకుండా పోయింది.వాలంటిర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటివి నేరుగా ప్రజలకు అందేలా చేస్తున్నారు.గతంలో అధికారం లో ఉన్న పార్టీ ఏదైనా కార్యకర్తల ద్వారా కొన్ని పనులు ప్రజలకు అయ్యేవి.ప్రజలలో వారికి పరపతి కూడా పెరిగి అది తిరిగి పార్టీకి ఉపయోగ పడేది.ప్రస్తుతం కార్యకర్తలు వాలంటిర్ లను బతిమాలి తమ ఉనికి చాటు కొనే ప్రయత్నం చేసుకొంటున్నారు. తమకు అందుతున్న సంక్షేమ ఫలాలు పై ప్రజలు సంతృప్తి గా వున్నారు.అదే సమయంలో తమ ద్వారా ఏ పని కావటం లేదని ,తమ ప్రమేయం లేకుండానే ప్రజల అవసరాలు తీరుతున్నాయని తమను ఎవరూ పట్టించుకోవడం లేదనే నైరాశ్యం లో కార్యకర్తలు వున్నారు. టీడీపీ పాలన లో జన్మ భూమి కమిటీ పేరుతో కార్యకర్తల అజమాయిషీ నడిచేది.ఏ సంక్షేమ పథకం వర్తించాలన్నా జన్మ భూమి కమిటీ దే తుది నిర్ణయం. దానితో కార్యకర్తల ఆగడాలకు హద్దు లేకుండా పోయింది.చివరకు అదే పార్టీ కొంప ముంచింది అని భావిస్తున్నారు. దానికి భిన్నంగా వైసీపీ పాలనలో ఎన్నికల వరకు కష్టపడిన కార్యకర్తలను ఎక్కడా పట్టించుకోకుండా వాలంటిర్ లను సృష్టించి వారి ద్వారా పార్టీ ల కతీతం గా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నూతన ఒరవడి సృష్టించారు . అలాగని వాలంటిర్ ల పై పెత్తనం చేస్తూ,మాటి మాటి కి వారిని ఇండ్లకు పిలిపించుకుని ఆదేశాలు ఇస్తూ ,తాము చెప్పినట్లు వినక పోతే వాలంటిర్ విధుల నుండి తప్పిస్తామని బెదిరించడం కార్యకర్తలు చేస్తున్నందున వాలంటిర్ లు కూడా అసంతృప్తి గానే పనిచేస్తున్నారు. పథకాలు వర్తింపు లో అందరికి సమాన న్యాయం జరుగుతుంది.సాధారణంగా గ్రామాలలో పార్టీ పట్టింపులు ఎక్కువ గా ఉంటాయి.అటువంటిది పక్కా వ్యతిరేక వ్యక్తికి కూడా తమ కన్నా ముందే అన్ని ఫలితాలు రావడం కూడా కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు.అలాగని ఫలితాలు పొందిన వారు కూడా తమేమన్నా ఆడిగామా అన్న ధోరణిలో వున్నారు. కొద్ది మంది ఆర్థిక పరంగా ముందున్న కార్యకర్తలు మాత్రం ప్రభుత్వ పనులు దక్కించుకుని సంతోషం గా వున్నా ఎక్కువ మంది మాత్రం నిరాశ లోనే వున్నారు. సదరు విషయం గ్రహించిన పార్టీ ఇప్పుడు సచివాలయం ఇంచార్జ్ లను నియమించి కార్యకర్తలను ఉత్తేజ పరచే పనిలో పడింది.అలాగే ఇంటింటికి వెళ్లి ఆ ఇంటికి తాము అందించిన సంక్షేమ పథకాలు తిరిగి తామే చెప్పుకోవలసి వస్తుంది. ఎన్నో వందల పట్టాలు ఇచ్చి పేదలకు ఇళ్ళు నిర్మిస్తున్నా ఏళ్ల తరబడి పోరాడిన తమకూ ఇచ్చారు ఇల్లు ఉన్నవాళ్లకు ఇచ్చారు అనే కోణంలో లబ్ధిదారులు వున్నారు.పట్టాలు వచ్చాయన్న సంతోషం కూడా లేకుండా ఇల్లు కట్టుకోక పోతే పట్టా రద్దు చేస్తామని బెదిరిస్తుండం తో లబ్ధిదారులలో ఆందోళన మొదలైనది. ఏదిఏమైనా తాము కాలు బయట పెట్టకుండా అన్నీ పనులూ ప్రభుత్వం ద్వారా అవ్వడం పై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నా,కార్యకర్తల నైరాశ్యం వల్ల పార్టీ కి భవిష్యత్ లో ఇబ్బందులు తప్పవు.

# అవసరం మేరకే విద్యుత్

## వినియోగించాలి ఏ ఈ కుమార్ రాజా

శంఖవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త : ఇంధన పొదుపు అందరి బాధ్యత అని, ఇంధనాన్ని ఆదా చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శంఖవరం మండల విద్యుత్ అధికారి బి ఏ ఎస్ కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం మండల కేంద్రమైన శంకవరంలో గల ఆయన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ . ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించేందుకు ఈ ఉత్సవాలు దోహదం చేస్తాయన్నారు. అవసరం మేరకు మాత్రమే విద్యుత్‌ను వినియోగించాలని, రాయితీపై లభించే సోలార్ ప్యానెళ్లను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం వల్ల విద్యుత్ ఆదా అవుతుందని.. అందుకే ఈ బల్బుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలో వీలైనంత వరకు విద్యుత్‌ను ఆదా చేసే స్టార్ రేటెడ్ ఉపకరణాలను ఉపయోగించాలన్నారు. సుస్థిర భవిష్యత్ కోసం ఇంధన పొదుపు అత్యావశ్యకమని.. భావితరాల భద్రత కోసం ఇంధనాన్ని



పొదుపుగా ఉపయోగించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే కర్బన ఉద్గారాలను నియంత్రించేందుకు ఇంధనాన్ని ఆదా చేయాల్సి ఉందని.. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# మాలలపై చేసిన వ్యాఖ్యలను వెనక్కుతీసుకోవాలి..

## నాయకుల డిమాండ్

అమలాపురం, డిసెంబర్ 14 ( ప్రభాత వార్త): అన్నదమ్ముల్లా కలిసి ఉండే మాల మాదిగల మధ్య విద్వేషాలు ప్రేరేపించే విధంగా కొందరు వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఇటీవల జరిగిన మాదిగల రాజకీయ చ్కెతన్య సభలో ఇతర కులాలకు చెందిన పలువురు నాయకులు మాలలను కించపరిచే విధంగా మాట్లాడారని ఇది బేషరతుగా ఆ మాటలను వెనక్కు తీసుకోవాలని మాల సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేశారు. అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మాల సామాజిక వర్గ నాయకుడు డీబీ లోక్ అధ్యక్షత జరిగిన సమావేశంలో నాయకుడు జంగా బాబూరావు, గెడ్డం సురేష్‌బాబు, ఉండ్రు బాబ్జి తదితర నాయకులు హాజరై మాదిగ రాజకీయ చ్కెతన్య సభలో కాపు నాయకుడు కల్వకొలను తాతాజీ, శెట్టిబలిజ సంఘ నాయకుడు కుడిపూడి సూర్యనారాయణరావుల వ్యాఖ్యలను ఖండించారు. ఈసందర్భంగా జంగా బాబూరావు మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉండే మాల మాదిగల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం సరికాదన్నారు. అసలు మాదిగలు ఏర్పాటుచేసుకున్న సమావేశంలో మాలల గురించి ఎందుకు ప్రస్తావించాలని, కాపు నాయకునిగా చెప్పుకుంటున్నటువంటి కల్వకొలను తాతాజీ గత 70 ఏళ్లుగా మాలలు రాజకీయంగా అన్నీ అనుభవిస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని అన్నారని ఇది చాలా దురదృష్టకరమైన అంశమన్నారు. టిక్కెట్లు ఇచ్చేది రాజకీయ పార్టీలు కానీ మాలలు కాదని ఈవిషయాన్ని తాతాజీ గుర్తెరగాలన్నారు. జనసాంద్రతను బట్టి రాజకీయ పార్టీలు ఆయా కులాలకు టిక్కెట్లు ఇస్తారని గుర్తుచేశారు. మాలల గురించి మీరు మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోకుంటే మీ వ్యాఖ్యలకు అట్రాసిటీ కేసు కూడా నమోదవుతుందన్నారు. మరో నాయకుడు ఉండ్రు బాబ్జి మాట్లాడుతూ ఐకమత్యంగా నడుస్తున్న అన్ని సామాజిక వర్గాల్లో చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, మాల మాదిగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు. మాల సామాజిక వర్గం మీద ఒక్క ఓటు మాదిగలకు ఎక్కువ ఉన్నా మేము వారికి ఓటేస్తామని, ఏ రాజకీయ పార్టీ అయినా జనాభా ప్రాతిపదికన టిక్కెట్లు ఇస్తాయని గుర్తుచేశారు. కమ్మలు, రెడ్లు అత్యంత తక్కువ శాతం ఉండి రాజ్యాదికారం పొందుకుంటున్నారని వారిపై పోరాటం చేయడానికి మీరు రండి.. మీమూ మీతో కలిసి నడుస్తామని అంతేకానీ లేని పోని వ్యాఖ్యలు ద్వారా వైషమ్యాలు రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. మరో నాయకుడు గెడ్డం సురేష్ బాబు మాట్లాడుతూ ఓసీ, బీసీ ఐక్యవేదిక అంటూ కేవలం ఇద్దరు నాయకులు నడిపిస్తున్నారని, ఇది ఐక్యవేదిక కాదని రెండు కేకే మాత్రమేనని కల్వకోలను, కుడిపూడి అంటూ ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో ఇసుకపట్ల రఘుబాబు, సాపే బాలరవి, పెయ్యల సాయి, నక్కా

# వైసిపి పాలనలో రాష్ట్రానికి అధోగతి..!

## టీడీపీ లోకి చేరిన వైసీపీ కార్యకర్తలు..

అల్లవరం, డిసెంబర్14 (ప్రభాతవార్త) : వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి అధోగతి పాలైన పరిస్థితి తలెత్తిందని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ బాలయోగి విమర్శించారు. అల్లవరం మండలం బోడసకుర్రులో గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీష్ మాధుర్ బాలయోగి తో పాటు అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అల్లవరం మండలం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసీపీ కార్యకర్తలు పలువురు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసుకుని పార్టీలోకి చేరారు . ప్రజా సమస్యల పరిష్కారం కోసం 9261292612 అనే నెంబర్ కి కాల్ చేసి వారి సమస్యలు నమోదు చేసుకోవాలని, టిడిపి నాయకులు ఆ సమస్యల పట్ల పోరాటం చేస్తారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మండలం అధ్యక్షుడు మల్లుల పోలయ్య , వేగిరాజు వెంకటరాజు, కడలి వెంకటేశ్వరరావు, పోతుల నరసింహరావు(నర్సయ్య), ముత్యాల బాబీ, కొపనాతి తాతాజీ, పోతుల సుభాష్, మట్టపర్తి బాబులు, పరమట శ్యామ్ కుమార్, యాళ్ల కాసుబాబు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, యాళ్ల ఈశ్వరరావు, యలగతూరి గోపాలం



, దొమ్మేటి రామకృష్ణ, కారెం చినబాబు, కొప్పాడి దుర్గారావు, కారాడి లక్ష్మణరావు, బస్వాని శ్రీను, మొయిల గణపతి, మల్లిపూడి నవీన్, ఐటీడీపి కాట్రు శ్రీను బాబు,రాష్ట్ర మరియు జిల్లా నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,సర్పంచ్ లు ,మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ లు, అనుబంద సంఘాల అధ్యక్షులు, కార్యదర్శి లు, మాజీ వార్డు మెంబెర్స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతబాబు డ్రైవర్ హత్య కేసును సిబిఐతో విచారణ జరిపించాలి..

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనందసాగర్ డిమాండ్..



అంబాజీపేట,డిసెంబర్ 14, ప్రభాతవార్త.. : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ హత్య కేసును సిబిఐతో విచారణ జరిపించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకానంద సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆనంద సాగర్ 'ప్రభాతవార్త'తో బుధవారం ఫోన్లో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని, దళితులు నా మేనమామలంటూ దొంగ చుట్టరికం కడుతున్న జగన్ మోహన్ రెడ్డి నిలువునా మోసం చేస్తున్నాడన్నారు. దళితల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి.. దళితులను ఉక్కుపాదంతో తొక్కు పెడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని రాష్ట్రం నుంచి సాగనంపేందుకు దళితుల సంసిద్ధం కావాలని ఆనంద సాగర్ పిలుపునిచ్చారు.

## ప్రత్తిపాడు అసెంబ్లీ స్థానం బీసీలు కేటాయించాలి

ఏలేశ్వరం డిసెంబర్ 14 (ప్రభాతవార్త): ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి తెలుగుదేశం పార్టీ బీసీలు కేటాయించాలని మాజీ ఉమ్మడి గోదావరి జిల్లాల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రొంగల సూర్యరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సూర్యారావు మాట్లాడుతూ బిసి ఎస్టి, ఎస్సీ మైనార్టీలు అధికంగా ఉన్న ప్రత్తిపాడు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే గెలుపు సునాయిసం అవుతుందన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న పైల సుభాష్ చంద్రబోస్ కు ఈసారి ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి శ్రీనివాసరావు,



ముచ్చి అప్పలరాజు, పైల అయ్యప్ప, బంక రాజు, వాగు రమేష్, గండేటి వేణు, దేవర అప్పారావు, కూళ్ళ రమేష్, సారిక శ్రీను, కోకా శ్రీనివాస్ తదతరులు ఉన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు వేగంగా పూర్తి చేయాలి .. తహశిల్దార్ వై.వి. సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, డిసెంబర్ 14, ప్రభాతవార్త :కొత్త ఓటర్ల నమోదు వేగంగా పూర్తి చేయాలని. బి. యల్. ఓ. లకు రాజవొమ్మంగి తహశిల్దార్ వై.వి. సుబ్రమణ్యాచారి సూచించారు. బుధవారం తహశిల్దార్ కార్యాలయంలో బియల్ ఓలతో సమావేశం జరిగింది. ఓటర్ల జాబితాలో మరణించిన వారిని తొలగించాలని తహసీల్దార్ అన్నారు. 6బి 75 శాతం కంటే తక్కువ ఉండరాదన్నారు. వలస ఓటర్లను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ సచిన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, త్రినాథ్, బి.యల్ .ఓ లు పాల్గొన్నారు.



## అనపర్తి ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన శాసనసభ్యులు

అనపర్తి డిసెంబర్ 14 ప్రభాతవార్త : అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అనపర్తి ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీయడం జరిగినది. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సహాయం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించొద్దని వైద్యులకు సూచించారు అనంతరం కోవిడ్ సమయంలో దాతలు ఇచ్చిన విరాళముల వడ్డీ సొమ్ముతో 1 లక్ష 50 వేల రూపాయలతో వైద్య సిబ్బందికి అవసరమగు కుర్చీలు మరియు టేబుల్స్ సిబ్బందికి ఏర్పాటు చేసిన గదులను ప్రారంభించారు. అనంతరం ఇటీవల ఆసుపత్రికి మంజూరు కాబడిన ఎనలైజర్ కొరకు ప్రత్యేకంగా ల్యాబ్ కు అవసరమగు ఒక ఏసీ మిషన్ను మరియు మౌలిక సదుపాయాలు సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయవలసిందిగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.



అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే ఆసుపత్రికి ప్రభుత్వం సిబ్బందిని కేటాయించడం జరిగినదని మిగిలిన వైద్యులను కూడా కేటాయించిన తర్వాత నుండి పూర్తి సేవలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు.

## జక్కంపూడి విజయలక్ష్మి ఆరోగ్యం కోసం హెూమం

రాజానగరం ప్రభాతవార్త : రాజానగరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆ పార్టీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్షి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ స్థానిక రాజలింగేశ్వర స్వామి, రాజగోపాలస్వామి ఆలయంలో మృత్యుంజయ హెూమం నిర్వహించారు. దీనిలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు,అర్చనలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ తన తల్లి విజయలక్ష్మి అనారోగ్య పరిస్థితి నుంచి తక్షణమే కోలుకుని సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ హెూమం జరిపించడం జరిగిందన్నారు. మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు మా కుటుంబంపై చూపుతున్న ఆదర అభిమానలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ హెూమం జడ్పిటిసి వాసంశెట్టి పెద్ద వెంకన్న దంపతులు, ఎంపీపీ మందారపు వీర్రాజు సీతారత్నం దంపతులు,వైస్ ఎంపీపీ కొల్లి వీర్రాజు సత్య దంపతులు దూలం చిన్న దంపతులు,దూలం పెద్ద, గంగిశెట్టి సోమేశ్వర రావు, కొలపాటి వెంకన్న,కాము, ప్రగడ చక్రి,కుందేటి



ప్రసాద్, సంగీత ప్రసాద్,వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థ ద్వారా "జగనన్న సాక్షాత్కారం"

### వైసిపి మహిళా నేత జమ్మలమడక నాగమణి

కాకినాడ రూరల్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను స్థాపించి తద్వారా వాలంటీర్ల సేవలో ప్రతీ ఇంటిముందు జగనన్న సాక్షాత్కరిస్తున్నడని అది ఓర్చుకోలేకే పచ్చ బ్యాచ్ వాలంటీర్లు పై విషం కక్కుతున్నారని వైకాపా రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రభుత్వము అందించే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రతీ ఇంటి తలుపు తట్టి ప్రతీ లబ్దిదారునకు అందించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై పడే ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటర్వ్యూలు, స్థానికత,మెరిట్ ప్రాతిపదికన రెండున్నర లక్షలకు పైగా వాలంటీర్ల నియామకం చేపట్టిందన్నారు. ఈ వాలంటీర్ వ్యవస్థ ద్వారా గత ప్రభుత్వాలలో ప్రజలు పింఛను, ప్రభుత్వం నుండి అందే సౌకర్యాల కోసం కాళ్లరిగేలా తిరిగే అవసరం లేకుండా సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించడమే కాకుండా ప్రతీ నెల ఒకటో తారీకున తెల్లవారక ముందే వృద్ధులకు,వికలాంగులకు పింఛను అందిస్తుండడం,రోజురోజుకీ జగనన్న పై ప్రజానీకానికి అభిమానం రెట్టింపు అవ్వడం



ప్రతిపక్షాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోందని అందుకే వారిని పాలక పక్షం "గూఢచారులు" గా ముద్రవేసి వారి విశ్వసనీయతను దెబ్బతీసేందుకు శాయశక్తులా కుట్ర పన్నుతోందని,ఐదేళ్ల తరవాత జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ముందే ఆలోచించి వాలంటీర్ వ్యవస్థను జగన్ సర్కార్ ఏర్పాటు చేసిందని అడ్డగోలు ఆరోపణలు పచ్చ మీడియా ప్రయత్నిస్తుందని అన్నారు. ఇది జగన్ మానవీయతకు, దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు.

## అదనపు ఖర్చులు తగ్గించేందుకు లారీ యజమానుల తీర్మానం

రావులపాలెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త) : ది ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి లారీలకు లోడింగ్, అన్ లోడింగ్, గుమాస్తా రుసుములు, ఆశీలు తదితర అదనపు ఖర్చులను లోడు చేసిన సరుకుల యజమానులే భరించాలని, ఈ నిబంధనను లారీ యజమానులంతా ఇకపై పాటిస్తామని రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు అంతా సహకరించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుగ్గన నాగరాజు ప్రకటించారు. రావులపాలెంలోని కోనసీమ కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం దుగ్గన నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉత్పత్తి దారుల నుంచి వినియోగదారులకు వస్తువులు చేరేందుకు ఉన్న సప్లయ్ చైన్ లో లారీలు, లారీ ట్రాన్స్ పోర్ట్ లు ఒకే భాగమన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు వినియోగదారులకు చేరావేయడంలో రవాణా రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అయితే ఇప్పటికే కోవిడ్ పరిస్థితులు, డీజిల్, టోల్ ఛార్జీలు పెంపుతో రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగం సంక్షోభంలో పడిందన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 30వ తేదీన జరిగిన రాష్ట్ర అసోసియేషన్ సమావేశంలో అదనపు ఖర్చులు లేకుండా కేవలం సరుకుల రవాణా కిరాయి మాత్రమే తీసుకోవాలని తీర్మానం చేసామన్నారు. మిగిలిన ఖర్చులు సరుకుల యజమానులే భరించాలని సూచించారు. వ్యాపారులు, కూలీలు తమకు సహకరించాలని కోరారు. దేశవ్యాప్తంగా అదనపు ఖర్చులు తగ్గించేందుకు లారీ యజమానులు ఉద్యమం మొదలు పెట్టారన్నారు. లారీ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు, జట్టు కూలీల



సహకారంతో ఉద్యమం ముందుకు తీసుకెళ్తామన్నారు. హమాలీలు, వ్యాపారులపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, ఇది విరోధం కాదని అదనపు ఖర్చులు భారంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుంచి లోడింగ్, అన్ లోడింగ్, హమాలీ కూలీలు లేకుండా సరుకు రవాణా కిరాయిలు మాత్రమే తీసుకుంటామని చెప్పారు. లారీ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు లారీలను లోడింగ్ కు పెట్టే ముందు ఈ విషయం గమనించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 35 లారీ ఓనర్స్ అసోసియేషన్లు ఈ సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి వాకపల్లి స్వామి నాయుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నందం వీర వెంకట సత్యనారాయణ, తమనంపూడి అమ్మిరెడ్డి, మేడపాటి త్రిమూర్తులు రెడ్డి, కలిదిండి శ్రీనురాజు, టి సురేంద్రరెడ్డి, చప్పిడి వరప్రసాద్, పెదవళ్ళ కృష్ణ, అడపా గోవి తదితరులు పాల్గొన్నారు.

# అతడే ఓ సైన్యం - సేవలకు నిలువుటద్దం

## గుడ్ షీడ్ అదినేత రమణారావు - వేలాది మంది కి చేయూత

అమలాపురం,డిసెంబరు14,ప్రభాతవార్త : అంకిత భావం,నిజాయితీ పెట్టుబడిగా అంచెలంచెలుగా ఎదగడమేగాకుండా సేవాభావంతో ముందుకు వెళుతున్నారు డా బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం జగ్గరాజు పేటకు చెందిన గుడ్ షీడ్ ఫౌండేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచె వి రమణారావు.తాను కష్టపడి సంపాదించిన దాంట్లోనే కొంత సొమ్మును తన స్వచ్ఛంద సంస్థ గుడ్ షీడ్ ఫౌండేషన్ ద్వారా దానధర్మాలకు కేటాయిసూ్త తన దాతృత్వాన్ని చాటుకుంటూ సమాజసేవకునిగా పేరొందారు. పకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు,రోడ్డు ప్రమాద క్షతగాత్రులను,అగ్నిప్రమాద బాదితులను తక్షణమే ఆదుకుంటూ తన ఉదారతను చాటుకుంటుంటారు.అగ్ని బాదితులు వందలాది మంది కి సహాయం నిత్యావసర వస్తువులు, సరుకులు,ప్రార్థనా మందిర నిర్మాణాలకు సిమ్మెంట్,ఐరన్ వంటి మెటీరియల్స్ ను అంజేసి తన దాతృత్వాన్ని





చాటుకుంటున్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి,వివిధ అనారోగ్యాలతో బాధపడుతోన్న బాదితులకు వేలాది మంది కి లక్షలాది రూపాయలు వైద్యసహాయానికి ఆర్థిక సహాయమందిస్తోన్న రమణారావు ప్రత్యక్షంగా వారికి ఆపద్భాంధవుడు.కొన్ని వందల మంది వివిధ రకాలుగా బాదపడుతోన్న బాదితులకు లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్థిక చేయూత నందిస్తున్నారు. నియోజకవర్గంలో దాదాపుగా 35వేలమందికి కరోనా కష్ట కాలంలో బియ్యం,నిత్యావసర వస్తువులు,సరుకులు సమకూర్చిన ఘనత కుంచె దే. అంతే కాదు ఫ్రంట్లైన్ వారియర్స్ గా ప్రభుత్వ వైధ్య బృందానికి పిపిఈ కిట్లు 1500 మందికి అప్పటి జెసి లక్ష్మీషా చేతుల మీదుగా వైద్యాధికారుల సమక్షంలో అందించి ప్రభుత్వ సహకారానికి తన చేయూతను అందించారు. అంతేకాదు పోలీసులకు అప్పటి హెూంమంత్రి సుచిరిత చేతుల మీదుగా ఫ్రంట్లైన్ వారియర్స్ గా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులకు శానిటైజర్లు,మాస్క్ లను అందజేశారు.ఉదయ్ గ్రూప్ ఆప్ కంపెనీలు,గ్రేట్ ఇండియా లైవ్ న్యూస్ సంస్థల అదినేతగా తాను స్వంతంగా సంపాదించిన దాంట్లోనే కొంత సేవాకార్యక్రమాలకి వెచ్చిస్తుంటారు.చిన్న కుటుంబం నుంచి ఆర్థికంగా అభివృద్ధి సాధించినా తాను నమ్మిన సిద్ధాంతం కోసం తప్పనిసరిగా సమయం,వ్యయం కొంత కేటాయించడంలోనే తృప్తి కలుగుతుందని ఆయన చెబుతున్నారు.చిత్తశుద్ధితో చేసే సేవాకార్యక్రమాలకు ఆయన నిలువుటద్దం.పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అభిమానంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆరంభం నుంచి తనదైన ముద్ర వేసుకున్నారు.తనదైన శైలిలో ప్రజలకు అందిస్తోన్న సేవలను గుర్తించి అఖిల భారత పంచాయితీ పరిషత్ వారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ పరిషత్ అధ్యక్షులు గా రమణారావుని నియమించారు.తనను నమ్మిన వారితోపాటు మరికొందరికి ఆర్థిక చేయూత నందిసూ్త తన సేవానిరతిని చాటుకుంటున్నారు. కరోనా కష్ట కాలంలో వేలాది పేద కుటుంబాలకు తనవంతు సేవలు అందించేందుకు నడుంబిగించారు. కరోనా సమయంలో ప్రజలను అప్రమత్తం చేశారు.అందరూ మాస్క్ లు దరించాలని,సామాజిక దూరం పాటించాలని,వైద్య సిబ్బందిని గౌరవించాలని, తుమ్మినా,దగ్గినా మోచేతిని అడ్డం పెట్టుకోవాలని ,తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలని ప్రచారం చేశారు.కరోనా వైరస్ సోకితే వాడవలసిన కోర్సు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ పై ఎంతోమందికి మందులు అందిస్తూ సోషల్ మీడియాలో స్పందించారు . కరోనా లాక్ డౌన్ సమయంలో పేదలకు,బియ్యం,నిత్యావసర వస్తువులు,కూరగాయలు,కిట్లను పంపిణీ చేసి కరోనా కష్టకాలంలో రమణారావు తనసేవాభావాన్ని చాటుకున్నారు.తమ అబిమాన నేత అదేశాలకు అనుగుణంగా ప్రజాబిష్టం మేరకు పాటు పడతానంటున్నారు. సేవలకు మార్గాలు అనేకం,మనస్సులో వుంటే చాలదు ఆశయం వుంటే ఏదైనా చేయవచ్చు నని ప్రయత్నాలు చేయాలని అప్పుడే వారి నిజాయితీ సేవలకు ప్రతిరూపంగా నిలుస్తోందని ఆయన బావిస్తున్నారు.తాను స్వంతంగా సంపాదించిన దాంట్లో నే కొంత సేవాకార్యక్రమాలకి వెచ్చిస్తుంటారు. చిన్న కుటుంబం నుంచి ఆర్థికంగా అభివృద్ధి సాధించినా తాను నమ్మిన సిద్ధాంతం కోసం తప్పనిసరి గా సమయం,వ్యయం కొంత కేటాయించడంలోనే తృప్తి కలుగుతుందని ఆయన చెబుతున్నారు.తన సేవలను మరింతగా పెంచడం తోడు తన సహచరులను కూడా బాగస్వామ్యం చేస్తున్నారు.తనకు ఈఅవకాశం ద్వారా ప్రజాబిష్టం మేరకు పాటు పడతానంటున్నారు. గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన నడిపూడికి చెందిన కత్తుల ధర్మారావు కుటుంబానికి వైఎస్సార్ సిపి నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేసి కుటుంబ యజమాని ఆకస్మిక మృతితో తల్లడిల్లి పోతున్న ఆకుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. నవంబర్ 26మాలల ఆత్మీయ కలయిక రోజున గుడాల వీరమ్మ చేరువుకు చెందిన పదేళ్ల వయస్సు కలిగిన చేట్ల నాగేంద్ర బాబు అంబేద్కర్ విగ్రహం దగ్గర బాణాసంచాకలుస్తుండగా పేలని బాంబు ను పట్టుకునే క్రమంచేతిలో పేలడం జరిగింది.ఆర్థోపెడిక్ హస్పిటల్ చికిత్స పొందుతున్న బాలునికి గుడ్ సీడ్ పౌండేషన్ ద్వారా ఫౌండర్ రమణారావు రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.అలాగే గోవవరం గ్రామానికిచెందిన నాగాబత్తుల ప్రసాద్ రెండు కిడ్నీలు పాడయిపోయి వారంలో మూడుసార్లు డయాలసిస్



చేయించుకుంటున్న సంగతిని తెలుసుకున్న గుడ్ షీడ్ చైర్మన్ కుంచె స్వయంగా 15వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. అంతేకాకుండా ప్రతీ నెలకూడా తనవంతు సహాయం అందిస్తానని గ్రామస్తులమధ్య బాదితునికి ధైర్యం చెప్పి ఆకుటుంబాన్ని ఒదార్చారు. ఉప్పలగుప్తం కు చెందిన వైసిపి ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు పోతుమూడి కొండబాబు కుమారుడు నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలిసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా రూ. 25 వేలు చెక్కును ఆ కుటుంబానికి అందించి అండగా నిలిచారు. కాగా ఇలా సేవాభావాన్న చాటుకుంటున్న రమణారావుని పలు సంస్థలు పురస్కారాలు అందించి తమ అభిమానాన్ని చాటుతున్నాయి.విభిన్న రంగాలలో సామాజిక సేవలు అందించిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావుకు మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. ఫిలాంత్రోపిక్ సొసైటి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 112వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రమణారావును సత్కరించి మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. మహాత్మాగాంధీ తెలుగు ఫిల్మ్ ప్రతిభ పురస్కారం తోపాటు మరెన్నో పురస్కారాలు ఆయనకు దక్కాయి.ఇలా ఎన్నో సేవాకార్యక్రమాలద్వారా తన ఉదారతను చాటుతుండగా భవిష్యత్తు లో మరెన్నో సేవలు అందిచాలని కోరుకుంటున్నారు.

# నాలుగు సంవత్సరాలుగా అన్నదానం



గొల్లప్రోలు, డిసెంబర్14 (ప్రభాతవార్త) : గొల్లప్రోలు మండలం లోని చేబ్రోలు గ్రామానికి చెందిన బుద్దాల శ్రీనివాస్ అనే యువకుడు గత నాలుగేళ్లుగా కత్తిపూడి నుండి పిఠాపురం వరకు రోడ్డు పక్కన ఉన్న పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాడు. ఈ కార్యక్రమం నేటితో 5 వ సంవత్సరంలో కి అడుగుపెట్టిన సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్దల సహకారాలతో,మరియు చుట్టుపక్కల శుభకార్యాలలో మిగిలిన భోజనాలను సేకరించి రోడ్డు పక్కన నివసించే వారికి ఆకలి తీర్చడం జరుగుతుందని తెలిపాడు. తనకు ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహాయ సహకారాలు అందిస్తున్న మిత్రులకు గ్రామ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈ రోజు ఐదవ సంవత్సరం లోకి అడుగు పెట్టిన సందర్భంగా ఓదూరి నాగేశ్వరావు ఆర్ధిక సహాయం తో నిత్యావసర సరుకులు పంచినట్టు శ్రీనివాస్ తెలియజేసాడు.

# రౌతులపూడి హై స్కూల్లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

రౌతులపూడి, డిసెంబర్ 14( ప్రభాతవార్త ): రౌతులపూడి హై స్కూల్ లో బుధవారం ఎంఈఓ ఆధ్వర్యంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి, జడ్పిటిసి గొల్లు చిన దివాణం, గ్రామ ఉ పసర్పంచ్ వాసిరెడ్డి భాస్కర్ బాబు, తాసిల్దార్ ఎల్ శివ కుమార్, ఎంఈఓ ఎస్ వి నాయుడు విచ్చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ పాఠశాల నుండి హాజరైన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక కథనం ను అడిగి తెలుసుకున్నారు. వీటిలో



ఐదు థీమ్స్ ను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. హెచ్ఎం గాడి కొండబాబు నోడల్ అధికారిగా వ్యవహరించారు.

# చీఫ్ మేనేజర్ శైలజ,మేనేజర్ నాగేశ్వరరావు లకు ఘన సన్మానం

మామిడికుదురు. డిసెంబర్14 ప్రభాతవార్త : మామిడికుదురు డిసిసిబి మేనేజర్ గా పనిచేస్తూ చీఫ్ మేనేజర్ గా పదోన్నతి పొందిన ఐవివిఎల్ శైలజ,సూపర్ వైజర్ గా పనిచేస్తూ మేనేజర్ గా పదోన్నతి పొందిన వి. నాగేశ్వరరావు లను బుధవారం నగరం పీఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా సహకార శాఖాధికారి ఎ. రాధాకృష్ణారావు పీఏసీఎస్ చైర్మన్లు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రాజోలు సబ్ డివిజనల్ అధికారి ఎం. ఏసునాయన, పాసర్లపూడి, ఈదరాడ పీఏసిఎస్ చైర్మన్లు యూవివి సత్యనారాయణ, బొలిశెట్టి భగవాన్,నోడల్ అధికారి మూర్తి,సీఈఓలు సి. హెచ్. రమేష్,




ఆర్. కె. జనార్ధన్, వై. ఏసుబ్బారావు,ప్రసాద్,జి. శ్రీరాములు సహకార శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముసురుమల్లి వంతెన నిర్మాణానికి 28 లక్షలు నిధులు మంజూరు

## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం: డిసెంబర్ 14 ప్రభాత. వార్త : గోకవరం :మండలంలోని కృష్ణుని పాలెం గ్రామ పంచాయతీ పరిధి రామన్నపాలెం గ్రామ సమీపంలో ముసరుమిల్లి కెనాల్ వంతెన నిర్మాణానికి సిఎస్ఆర్ నిధుల నుండి జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కృషితో సుమారు 28 లక్షల రూపాయలు మంజూరు చేయించి వంతెన నిర్మాణానికి ఎనలేని కృషి చేసి రైతులు పాలిట ఆశాజ్యోతి గా నిలిచారు అన్నారు బుధవారం ముసురుమిల్లి కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు గ్రామ పంచాయతీ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు ఎంపీడీవో కే వి ఎస్ ఎస్ మూర్తి ముసరు మిల్లి కాలువ పైవంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ ఈ వంతెన రావడానికి రైతులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే చంటిబాబు ఎంతో కృషి చేసి నిధులు తీసుకురావడం జరిగిందని కృష్ణుని పాలెం గ్రామ పంచాయతీ పరిధి రైతులు ప్రజలు అందరూ ఎమ్మెల్యే చంటిబాబుకి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు ఈ ముసురుమిల్లి కెనాల్ వంతెన నిర్మాణం వల్ల



8వందల ఎకరాల రైతులుకి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు జోగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు దృష్టికి తీసుకురావడంతో ఈ వంతెనపై దృష్టి పెట్టి నిర్మాణానికి అధికారులతో మాట్లాడి ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు వారికి మా పంచాయతీ తరపున రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతున్నాము అన్నారు ఈ ముసురుమిల్లి కెనాల్ వంతెన నిర్మాణం 2023 జనవరి నెలాకరికి పూర్తి చేయడం జరుగుతుందని ముసిరుమీల్లి కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# శాయ్ క్రీడాకారులకు స్విమ్మింగ్ లో పతకాలు

యానం డిసెంబర్ 14, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానాం వాటర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పూణేలో ఈ నెల 8 నుంచి 11 వరకు జరిగిన రెండవ జాతీయ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో యానాం స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా(శా య్) క్రీడాకారులు పతకాలు సాధించారని కోచ్ ఉదయకుమార్ తెలిపారు. 800 మీటర్లలో మచ్చారాజు సీనియర్స్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని, జూనియర్స్, 50 మీటర్ల విభాగంలో నాగం పురందేశ్వరీ పూజిత ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ ను, 100 మీటర్ల విభాగంలో జి. మహేష్ బాబు, సీహెచ్ వంశీ మనోజ్, ఎం. రాజు, జాసన్ సాల్మన్ ప్రథమస్థానం సాధించి గోల్డ్ మెడల్ ను, 200 మీటర్లలో సిల్వర్ మెడల్ ను సైతం సాధించారని తెలిపారు.


# నగర పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలి



ఏలేశ్వరం డిసెంబర్ 14 (ప్రభాతవార్త): నగర పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఇటీవలే నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కే శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆముదాలవలసలో కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉ ందన్నారు. తొలుత ఏలేశ్వరం నగర పంచాయతీలో మేనేజర్ గా పనిచేస్తూ ఇన్చార్జి కమిషనర్ గా పని చేశానని తర్వాత పూర్తిస్థాయి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకుని త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చూస్తా అన్నారు. నగర పంచాయతీ ఉద్యోగులు కే రవికుమార్, బి వెంకటేశ్వర్లు, జి అరుణాచలం, పప్పు నాగేశ్వరరావు, కర్రోతు రమేష్ ,కే మహేష్, డి రమణ తదితరులు నూతన కమిషనర్ ను అభినందించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పరిశీలించిన డి.వి.ఈ.ఓ.

రావులపాలెం, డిసెంబరు 14 (ప్రభాతవార్త) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అర్థ సంవత్సర పరీక్షలను బుధవారం డిస్ట్రిక్ట్ వొకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎస్. వి. వి. సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. పరీక్షల నిర్వహణను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ సురేష్ రెడ్డి, టి రాకేష్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ పాలన తెలుగుదేశం పార్టీ తో సాధ్యం...

## మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు

కాకినాడ రూరల్,డిసెంబర్ 14(ప్రభాత వార్త): కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రూరల్ మండలం రేపూరుగ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి తో పాటు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేపూరు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేపిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి బ్రిడ్జిలు నిర్మాణం చేశామన్నారు. అలాగే తూరంగి గ్రామంలో తాగునీటి సమస్యను, విద్యుత్ సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. స్కూల్ బిల్డింగులు ,స్మశానవాటికలు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, డ్రైనేజీలు, ఒకేసారి 44అంగన్వాడీ భవనాలు నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. కాకినాడ సముద్రతీరాన్ని అభివృద్ధి పరచడంలో భాగంగా ఎన్టీఆర్ బీచ్, గ్లాస్ బ్రిడ్జ్, శిల్పారామం, బీచ్ పార్క్ లను నిర్మించడం జరిగిందన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో శంఖు స్థాపన చేసిన పనులను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమ



పథకాలు అమలు చేయడంలో తెలుగుదేశం పార్టీ పనిచేయడం జరిగిందన్నారు. ప్రస్తుత జగన్ పాలనను ప్రజలు తిరస్కరిస్తున్నారని, తాము పాదయాత్ర చేస్తూ వెళ్తుంటే బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పిల్లి ఎంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేపూరు మాజీ ఎంపీటీసీ పెండెం కృష్ణ, ఎలుగుబంటి సూర్య ప్రకాష్ రావు, గాదె అప్పారావు, దూళ్ళ బాబులు, ముద్రగడ స్వామి, కల్యానపు అంజి, పెండెం గణేష్, సంపర మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ కర్రి వెంకటరాజు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ మట్టా ప్రకాష్ గౌడ్, కోటగిరి మహేంద్ర బాబు, చీపురుపల్లి జయేంద్రబాబు, కాకర్ల బుజ్జి చౌదరి మాజీ కార్పొరేటర్లు పాలిక ఉషారాణి, పలివెల త్రిమూర్తులు, పిల్లి విజయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


# యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా ఆదివిష్ణు

ఏలేశ్వరం డిసెంబర్ 14 (ప్రభాతవార్త): యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా ఏ ఆది విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం సాధించుకునేందుకు ఉద్యోగ ఉపాధ్యాయులు ఐక్యంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏలేశ్వరం మండల యు టి ఎఫ్ నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు జి సుందర రావు,అధ్యక్షులుగా ఏ ఆదివిష్ణు,సహాధ్యక్షులుగాఎస్గ ణపతిరావు,మహిళా సహా అధ్యక్షులుగా పి గంగాభవాని, ప్రధాన కార్యదర్శిగా ఎస్ సంజీవ్,కోశాధికారిగా కె రవి లను ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త మతికాని రాంబాబు, పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, కార్యదర్శి జోగిరాజు, జహీరుద్దీన్ తదితరులు ఉన్నారు.



# ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్ చాప్టర్

గండేపల్లి డిసెంబర్ 14 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారిచే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) స్టూడెంట్స్ చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జె. ఎన్. టి. యు. కె మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మరియు డైరెక్టర్ డా. బి. బాలకృష్ణ విచ్చేసి ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ చాప్టర్ వలన విద్యార్థులు ఐ. ఇ. ఐ జర్నల్స్ ఉచితంగా ఉ పయోగించుకోవచ్చు అని డా. రమేష్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. బి. బాలకృష్ణ ఐ. సి. ఇంజిన్లు & ఆవిరి బాయిలర్లు అనే అంశంపై సందేశం ఇచ్చారు. ప్రిన్సిపాల్ డా. ఎ. రమేష్,



డీన్ డా. పి. రవికుమార్, విభాగాదిపతి డా. వై. కే. ఎస్. సుబ్బారావు, కోఆర్డినేటర్ డా. అఖిలేష్ కుమార్ సింగ్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు హాజరు అయ్యారు.


# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పరిశీలించిన డి.వి.ఈ.ఓ.

రావులపాలెం, డిసెంబరు 14 (ప్రభాతవార్త) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అర్థ సంవత్సర పరీక్షలను బుధవారం డిస్ట్రిక్ట్ వొకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎస్. వి. వి. సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. పరీక్షల నిర్వహణను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ సురేష్ రెడ్డి, టి రాకేష్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# జాతీయ రహదారిని కమ్మేసిన పొగ మంచు

## - లైట్లు వెలుగులో వాహన రాకపోకలు

రాజవొమ్మంగి, డిసెంబర్ 14, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో బుధవారం ఉదయం పొగ మంచు కమ్మేసింది. ఇంటి నుండి బయటకు వస్తే వర్షంలో తడిసిన రీతిలో తయారయ్యే పరిస్థితి ఏర్పడింది. 516 ఈ జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు లైట్లు వేసుకొని ప్రయాణం చేయవలసి వచ్చింది. పాదచారులు ఎదురుగా వచ్చే వారిని గుర్తించలేని విధంగా దట్టంగా పొగమంచు అల్లుకుంది. పొగమంచులో తిరిగితే తలనొప్పి, రొంప, వంటి సీజనల్ వ్యాధులకు గురౌతున్నారు.



# శ్రీ కామాక్షి అమ్మవారి కటాక్షంతో గ్రామాభివృద్ధి..

అంబాజీపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త : కంచి పీఠం శ్రీ కామాక్షి అమ్మవారి అనుగ్రహం వల్ల ముక్కామల గ్రామం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని కంచి కామకోటి 70వ పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు అన్నారు. ముక్కామలలో శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక భక్తులు భూమి పూజను బుధవారం నిర్వహించారు. స్థానికంగా ఉ ండే బ్రహ్మసత్రంను నిర్వహించిన దువ్వూరి లక్ష్మినారాయణ సోమయాజులు దంపతులు, ఏలేశ్వరపు రాధాకృష్ణ దంపతులు,భమిడిపాటి శేఖర్ దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి



గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సుమారు రూ. 3 కోట్ల రూపాయలతో నిర్మించే ఆలయ నిర్మాణంలో తమిళనాడుకు చెందిన మేస్త్రీలు,నిపుణులైన శిల్పికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండారు మల్లి, దువ్వూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

